ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 11 ఏప్రిల్ 2026

# ప్రజలందరి సమానత్వం కోసం పోరాడిన యుగపురుషుడు మహాత్మ జ్యోతిబాపూలే..!

**-కుల వివక్ష వ్యతిరేక ఉద్యమకారుడు. -మహిళా విద్యా ప్రదాత. -భారతదేశ తొలి తరం సామాజిక తత్వవేత్త జ్యోతిబా మహాత్మ పూలే.**

## నేడే మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి.

**ఆంధ్ర ప్రగతినంద్యాల జిల్లా ఏప్రిల్ 10:**
భారతదేశంలో యుగ పురుషుడైన సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11 న దేశవ్యాప్తంగా జరుపుకోవడం జరుగుతుంది. భారతీయ సామాజిక సంఘసంస్కర్త మహిళ విద్యా ప్రదాత, కుల వివక్ష వ్యతిరేక ఉద్యమకారుడు, ఆలోచనాపరుడు, కార్యకర్త, ఆయన తన జీవితాన్ని కుల ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా పోరాడటానికి మరియు అణగారిన వర్గాల కోసం, మహిళల కోసం, మరియు నిమ్న కులాల వారి హక్కుల కోసం వాదించడానికి తన జీవితాన్ని అంకితం చేసిన జ్యోతిరావు మహాత్మా పూలే 1827 వ సంవత్సరంలో ఏప్రిల్ 11 న మహారాష్ట్ర ,పూణేలో జన్మించారు. ఆధునిక భారత దేశ సమాజంలో అందరికంటే గొప్ప శూద్రుడు హిందూ సమాజంలో అగ్రకులాల వారి క్రింద బానిసలుగా బతుకుతున్న కింది కులాల వారిలో తమ బానిసత్వం పట్ల ఆయన చైతన్యం రగిలించారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించుటకు భారతదేశానికి అతి ముఖ్యమైన మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ పూలే తన గురువు అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రకటించుకున్నారు. అయితే మహాత్మ పూలే "దేశమనే దేహానికి శూద్రులు ప్రాణం, రక్తనాళాలలాంటి" వాళ్లు అని చెప్పాడు మహాత్మ పూలే. ఆయన ఒక భారతీయ గొప్ప సంఘసంస్కర్త, రచయిత, పేద కార్మికులు, మహిళలతో సహా ప్రజలందరికీ సమానత్వం కోసం పోరాడిన యోధుడు. ఆయన హిందూ కుల వ్యవస్థను తీవ్రంగా విమర్శించారు. ఈ వ్యవస్థ ప్రజలను వారు పుట్టిన సామాజిక వర్గాన్ని బట్టి వేరుచేసి వర్గీకరిస్తుంది. కుల వ్యవస్థలో అట్టడుగున ఉన్న శూద్ర కులాలు అంటే చేతి వృత్తుల వారు మరియు కూలీలు అదేవిధంగా నేడు షెడ్యూల్డ్ కులాలు లేదా దళితులు అనే పిలువబడుతున్న సమూహాలు ఎదుర్కొంటున్న వివక్షను మహాత్మ పూలే తీవ్రంగా ఆ రోజుల్లో ఖండించారు. భారతదేశంలో అగ్రవర్ణ బ్రాహ్మణులకు ఎవరు ఆధీనంలో ఉండని ఒక నూతన సామాజిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని మైన ఆకాంక్షతో ఆయన ఒక ఉద్యమానికి నాయకత్వం వహించారు. మహాత్మ పూలే మహిళల హక్కుల కోసం కూడా పోరాడారు. సామాజిక మార్పు తీసుకురావడానికి విద్య అత్యవసరం అని నమ్మి ఆయన బాలికల కోసం మరియు నిమ్న కులాల పిల్లల కోసం పాఠశాలలను స్థాపించారు. భారతదేశంలోని సాంప్రదాయ సామాజిక వర్గాలలో అత్యంత నిమ్న మైన శూద్ర సామాజిక వర్గంలోని మాలి కులానికి చెందిన వారు. పూలే చిన్నతనములో ప్రతిభావంతుడైన విద్యార్థి , కానీ మాలి పిల్లలలో ఉన్నత విద్యను అభ్యసించడం అసాధారణం మాలి కుటుంబాలకు చెందిన అనేక ఇతర పిల్లలలాగే మహాత్మ పూలే కూడా చిన్న వయసులోనే తన చదువును మానేసి స్వయంగా పనిచేయడం ప్రారంభించారు. అయితే మహాత్మ పూలే వారి ఇంటి ప్రక్కల ఉన్న పొరుగువారిలో ఒకరు, తన కుమారుడుని పాఠశాలకు పంపమని అతని తండ్రిని ఒప్పించడంలో సహాయపడ్డారు. ఆనేపథ్యంలో 1840 వ దర్శకములో మహాత్మ పూలే పూణేలో స్కాటిస్ క్రైస్తవ మిషనరీలు నడుపుతున్న ఒక మాధ్యమిక పాఠశాలలో చదివాడు. జ్యోతిబాఫూలే అక్కడ తెలుసుకున్న చారిత్రక ఉద్యమాలు మరియు ఆలోచనపరుల నుండి సంపూర్ణ ప్రేరణ పొందాడు. వారిలో 1791వ సంవత్సరంలో థామస్ పైనే రచించినటువంటి రైట్స్ ఆఫ్ మ్యాన్ (మానవ హక్కులు) ఈ పుస్తకము చాలా ప్రభావితం చేసినది. అదేవిధంగా అమెరికాలోని స్వాతంత్ర్య మరియు బానిసత్వ వ్యతిరేక ఉద్యమాల నుండి చాలా విషయాలు నేర్చుకున్నారు.

గౌతమ బుద్ధున్ని మరియు యోగి కవి అయిన కబీర్ రచనలు ఆయన యొక్క బోధనలు నుండి కూడా ప్రేరణ పొందాడు. ప్రజలందరి సమానత్వం కోసం పోరాడిన యుగపురుషుడు, మహాత్మ జ్యోతిబాపూలే ప్రజలను తన ఇంటికి నిరంతరము ఆహ్వానించేవారు.

### విద్య ద్వారా సమానత్వం,చదువే అన్ని సమస్యలకు పరిష్కారం అన్న మహోన్నతుడు పూలే

1848 వ సంవత్సరంలో మహాత్మ పూలే ఒక అగ్రవర్ణ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన తన స్నేహితుని




వివాహానికి ఆహ్వానించబడ్డాడు. పెళ్ళికొడుకు బంధువులు ఆయన నిమ్న కులానికి చెందిన వాడు కనుక ఆయన నేపథ్యాన్ని చూసి ఎగతాళి చేస్తూ అవమానించడంతో దాంతో ఆయన
ఆవివాహ వేడుక నుండి తిరిగి వెళ్లిపోయారు. అప్పుడు ఈ సంఘటన ద్వారా కుల వ్యవస్థలోని అన్యాయాల పట్ల ఆయన కళ్ళు తెరిపించింది ఈ వ్యవస్థ పట్ల తిరుగుబాటు చేయుటకు కఠినమైన అంకుటిత దీక్షతో తిరుగుబాటుకు పూనుకున్నాడు. ఈ కుల వ్యవస్థ అనేది విదేశీ శక్తులు భారతదేశంలో ప్రవేశపెట్టిన ఒక పరాయి వ్యవస్థ అని మహాత్మ పూలే వాదించారు. ఆ రోజుల్లో బాలికలు అభ్యసించడం అత్యంత అరుదు. భారతదేశంలో బాలికలు చదువుకు దూరంగా ఉన్న కాలంలో మొట్టమొదటిసారిగా 1848 వ సంవత్సరములో ఆయన పూనే లో నిమ్న కులాల బాలికల కోసం ఒక మార్గదర్శక పాఠశాలను ప్రారంభించారు. ఆయన తన భార్య సావిత్రిబాయి పూలే కు ఇంట్లోనే విద్యను స్వయంగా తానే నేర్పించారు. మరియు ఆమె ఆ బాలికల పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా మారింది ఆ తర్వాత కొన్ని సంవత్సరాలలో పూలే దంపతులు బాలికల కోసం మరిన్ని పాఠశాలలను స్థాపించడం జరిగింది.

### సామాజిక సమానత్వం కోసం సత్యాన్వేషణ

సామాజిక సంస్కర్త సాంస్కృతిక విప్లవోద్యమకారుడు మహాత్మ పూలే. ఆధునిక కాలంలో దేశంలో సామాజిక వర్గాల నుంచి సంస్కరణ ఉద్యమాలను నడిపించిన వారిలో ఆధ్యుడు జ్యోతిబాపూలే , నడిపిన ఉద్యమానికి మాలి, కున్బీల తర్వాత ఎక్కువగా ఆయనకు అండగా నిలబడిన వారు తెలుగువారు, వారిలో రామయ్య, వెంకయ్య, అయ్యవారు, జాయకరడి లింగూ లాంటి, అనేకమంది తెలుగువారు సత్యశోధకు సమాజ్ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. అదేవిధంగా "దీనబంధు" పత్రిక నిర్వహించడానికి ముద్రణా యంత్రాన్ని 1874 సంవత్సరంలో సమకూర్చినవారు మన తెలుగు వారే చాలామంది ఆదిలాబాద్ జిల్లా నుండి మరాఠీలో స్థిరపడిన వారు అనేక మంది తెలుగువారు ఉన్నారు, నిమ్న కులాల ప్రజల కోసం, అలాగే మహర్లు, మరియు మాంగ్ ల కోసం మహాత్మ పూలే దంపతులు సనాతన బ్రాహ్మణుల నుండి గణనీయమైన వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. వారు సామాజిక యధాతథ స్థితిని దెబ్బతీస్తున్నారని వారిని నిందించారు అయినప్పటికీ పూలే మరియు సావిత్రిబాయి పూలే సామాజిక ఆర్థిక మరియు లింగ సమానత్వం కోసం తమ పనిని కొనసాగించుకుంటూ సమాజంలోకి వెళ్లారు. అదేవిధంగా బాల్యవివాహాలను వ్యతిరేకించారు. వితంతువులకు పునర్వివాహం చేసుకొనే హక్కును సమర్థించారు, దీనిని అగ్రవర్ణ హిందువులు తిరస్కరించారు. అదేవిధంగా పూలే దంపతులు గర్భవతులైన వితంతువుల కోసం మరి ముఖ్యంగా బ్రాహ్మణుల కోసం ఒక గృహాన్ని, అలాగే వారి పిల్లల సంక్షేమం కోసం ఒక అనాధ ఆశ్రమాన్ని ప్రారంభించినారు. పూలే మరియు సావిత్రిబాయి పూలే వీరు ఇరువురు ఈ పిల్లలలో ఒకరిని దత్తత తీసుకున్నారు. 1873 వ సంవత్సరంలో సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించడానికి, ఐక్యతను సాధించడానికి "సత్యశోధకు సమాజ్" అంటే సత్య అన్వేశుకుల సమాజం కోసం విలువలతో జీవిస్తారని సంస్కరణ సమాజాన్ని స్థాపించారు.సామాజిక సమానత్వమును ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలను నిర్వహించారు.శూద్రులను మరియు నిమ్న వారిని ఏకం చేసి వారందరినీ ఉన్నత స్థితికి తీసుకురావడం కొరకు మరియు కుల వ్యవస్థ వల్ల కలిగే సామాజిక-ఆర్థిక అసమానతలను తొలగించడం సత్యశోధకు సమాజ్ యొక్క లక్ష్యం ఈ సమాజం విద్య యొక్క ప్రాముఖ్యతను కూడా నొక్కి చెప్పింది, అలాగే బ్రాహ్మణ పురోహితులు లేకుండా వివాహాలు చేసుకోవడానికి ప్రజలను ప్రోత్సహించింది. సామాజిక వర్గంతో సంబంధం లేకుండా సత్యశోధకు సమాజంలో చేరడానికి ఎవరికైనా స్వాగతం అని పూలే స్పష్టం చేశారు. బ్రాహ్మణ ఆధిపత్య కుల వ్యవస్థలో అణచివేతను పంచుకున్న ప్రజలను ఏకం చేయడం కోసం పూలే యొక్క ప్రాథమిక ఉద్దేశ్యాలలో ప్రధానమైనది. సత్యశోధకు సమాజంలో ప్రధానంగా గ్రామ నేతల కులాల వారు ఉన్నప్పటికీ, సభ్యులలో బ్రాహ్మణులు మరియు వివిధ మత సాంప్రదాయాలకు చెందిన వారు కూడా ఉన్నారు. పూలే తన వ్యక్తిగత ఆనాడు బావిని కూడా ప్రజలందరి ఉపయోగ కోసం తెరిచిఉంచారు, ఇది ఆయన స్వాగతానికి ఆనాటి సమాజంలో ప్రతీకగా నిలిచింది.

### మహాత్మ జ్యోతిబాపూలే రచనలలో "గులాంగిరి" చారిత్రాత్మకమైన గ్రంథము

సామాజిక సమానత్వం స్వేచ్ఛ ఆత్మగౌరవం ఉద్యమాలకు ఆధ్యుడై ఐక్యమత్య సమాజం కోసం అనునిత్యం మహాత్మ జ్యోతిబాపూలే శ్రమించాడు. స్త్రీ పురుష లింగ వివక్ష, కుల బానిసత్వం పై అలుపెరుగని పోరాటం చేసిన శిఖరం. సామాజిక రుగ్మతలను అసమానతులను నిర్మూలించడానికి "గులాంగిరి"ఒక చారిత్రాత్మకమైన రచన చేశారు అంటే బానిస బతుకులు, పూణే సత్యశోధక సమాజ నివేదిక, చత్రపతి శివాజీ, తృతీయరత్న,రాజ్ భోంస్లేయాంఛ,విద్యాకాథాతిల్, బ్రాహ్మణ్




పంతోజి,మొదలైన రచనలు చేశారు. అదేవిధంగా వితంతు మహిళా అనాధ శిశువులకై "సేవాసదనం" స్థాపించారు. బహుజనుల సమాజాన్ని బానిసలు చేసిన దాస్య భావాల బోధకులను ఎదిరించి వర్ణ వ్యవస్థ పై తిరుగులేని బావుట ఎగరేసిన తిరుగుబాటుదారుడు. భారతదేశంలో కులం గురించిన సిద్ధాంతాన్ని శాస్త్రీయంగా రూపొందించిన తొలి దార్శనీకుడు మహాత్మ జ్యోతిబాపూలే రైతుల , కార్మికుల సమస్యల కోసం బాధలు వివరించేందుకు 1877 వ సంవత్సరంలో సత్యశోధన సమాజం తరపున "దీనబంధు" అనే పత్రికను స్థాపించాడు.1853 వ సంవత్సరంలో మహిళల కోసం, అనాధ శిశువుల కోసం అనేక సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. 1868 వ సంవత్సరంలో తన ఇంటి దగ్గర ఉన్న స్నానాల తొట్టి వద్ద స్నానం చేసేందుకు అంటరాని వారికి అనుమతిచ్చారు. 1869 సంవత్సరంలో "పౌరోహిత్యం యొక్క బండారం" అనే పుస్తక రచన చేశాడు. 1880 వ సంవత్సరంలో భారత ట్రేడ్ యూనియన్ ఉద్యమ పితామహుడు లోఖాండేతో కలిసి రైతులను, కార్మికులను, తదితరులను సంఘటితం చేసేందుకు ప్రయత్నించాడు. 1873 వ సంవత్సరంలో గులాంగిరి (బానిసత్వం) అనే పుస్తకమును ప్రచురించాడు. ఈ గ్రంథంలో బ్రాహ్మణీయ అమానుష సూత్రాలను, శూద్రులు అతిశూద్రులపై మనువాద బ్రాహ్మణుల క్రూర వైఖరిని పూలే తులనాత్మకంగా పరిశీలించాడు. సహపంక్తి భోజనానికి సంసిద్ధత ప్రకటించాడు.

### కుల వివక్ష లేని సమాజం కోసం, సమ సమాజ స్థాపన కోసం నిరంతరము పరితపించిన పూలే

1883 వ సంవత్సరములో సేద్యగాడి చెర్నాకోల పుస్తక రచన పూర్తి చేశారు ఏప్రిల్ నెలలో బొంబాయిలో జరిగిన ఒక సమావేశంలో పుస్తక సారాంశాన్ని వినిపించాడు 1885 సంవత్సరంలో సత్యసారాంశం ప్రచురించారు ఇదే సమయంలో ప్రచురితమైన తన హెచ్చరిక అంటే వార్నింగ్ అనే బుక్ లేట్ లో ప్రార్థన సమాజం, బ్రహ్మ సమాజం తదితర బ్రాహ్మణీయ సంస్థలమీద తీవ్రమైన విమర్శలు గుప్పించాడు. 1891లో మహాత్మాపూలే రచించిన సార్వజనిక్ సత్య ధర్మ పుస్తకము ఆయన మరణానంతరము ప్రచురితమైంది. ఇందులో చాతుర్వర్ణ వ్యవస్థను దుయబటాడ్డాడు, మద్యపానాన్ని వ్యతిరేకించాడు.1888 వ సంవత్సరంలో కుల మత వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి సభ్యత్వం కల్పించేవారు మనువాద బ్రాహ్మణులు వేదాలను పవిత్రంగా భావించడాని మహాత్మఫూలే వ్యతిరేకించాడు. విగ్రహారాధనను కూడా ఖండించాడు. 1891 సంవత్సరంలో ఆయన ప్రచురించిన సార్వజనిక్ ధర్మ పుస్తక్ మత సాంఘిక విషయాలపై పూలే గారి యొక్క అభిప్రాయాలను స్పష్టంగా తెలియజేస్తుంది. స్త్రీ పురుషుల మధ్య లింగ వివక్షను కూడా విమర్శించాడు. సమానత్వం, ఐక్యమత్యంతో కూడిన సమాజాన్ని కాంక్షించారు.
ఆనాటి అజ్ఞాన సమాజంలో విపరీతంగా బాల్య వివాహాలు సర్వసాధారణంగా జరిగేవి. ముసలివారికిచ్చి పెళ్లిళ్లు చేయడం వల్ల చిన్నతనంలోనే మహిళలు పెద్ద సంఖ్యలో వితంతువులయ్యేవారు. ఇలాంటి వితంతువులు మళ్లీ వివాహం చేసుకోవడానికి ఆనాటి సమాజము అంగీకరించేది కాదు కట్టుబాట్లతో తీవ్రంగా అణిచివేసేది. అందువల్ల వితంతువులు పునర్వివాహాలు చేసుకునే విధంగా వారిని గురించి జ్యోతిబాపూలే ప్రజలలో చైతన్యము తీసుకొచ్చాడు. 1864 వ సంవత్సరంలో "బాలహత్య ప్రతిబంధక్ గృహ"స్థాపించి వితంతువులైన మహిళా గర్భిణీ స్త్రీలకు కొండంత అండగా నిలిచాడు. దేశంలోనే ఇటువంటి సేవ కేంద్రం స్థాపించడం దేశంలోనే మొదటిది. 1872 వ సంవత్సరంలో ఈ కేంద్రంలో జన్మించిన ఒక బ్రాహ్మణ వితంతువు కుమారుడిని జ్యోతిబాపూలే దత్తత తీసుకున్నారు. ఆనాటి అజ్ఞాన సమాజంలో విపరీతంగా బాల్య వివాహాలు సర్వసాధారణంగా జరిగేవి. ముసలివారికిచ్చి పెళ్లిళ్లు చేయడం వల్ల చిన్నతనంలోనే మహిళలు పెద్ద సంఖ్యలో వితంతువులయ్యేవారు. ఇలాంటి వితంతువులు మళ్లీ వివాహం చేసుకోవడానికి ఆనాటి సమాజము అంగీకరించేది కాదు కట్టుబాట్లతో తీవ్రంగా అణిచివేసేది. అందువల్ల వితంతు పునర్వివాహాల
ఆనాటి చీకటి రోజులలో శూద్రులను బ్రాహ్మణుల చెర నుండి కాపాడటమే మహాత్మ పూలే నడిపిన ఉద్యమ ముఖ్య ఉద్దేశం ఈ సమస్త సభ్యులు పురోహితుల అవసరం లేకుండానే దేవుని ఆనాడు పూజించేవారు. కనుక మహాత్మ పూలే రచించిన మహోత్తర గ్రంథం "గులాంగిరి"సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజల కొరకు మహిళల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేసిన ఆయనకు "మహాత్మా" బిరుదు ఇచ్చారు. ఆయన దీర్ఘకాలిక జబ్బుతో బాధపడుతూ నిరంతరం సమసమాజ స్థాపన కోసం పరితపించిన జ్యోతిబాపూలే 1890 సంవత్సరంలో నవంబర్ 28 వ తారీఖున కన్నుమూశాడు. నేడు ఆయన జయంతి సందర్భంగా ఆ మహానుభావుడికి ఘన నివాళులు అర్పిస్తూ బహుజన సమాజం ఆయన అడుగుజాడల్లో నడుస్తారని రాజ్యాధికార విజయాలు పొందుతారని కోరుకుందాం.



డా.జి.బాలస్వామి
న్యాయవాది మరియు ఫ్రీలాన్స్ జర్నలిస్టు